# బచ్చన్ ప్లే స్కూల్లో ఘనంగా హెూలీ సంబరాలు

**అనంతపురం మార్చి 13 నవభూమి :**అనంతపురంలో రాంనగర్లో బచ్చన్ ప్లే స్కూల్లో గురువారంహెూలీ పండుగను ఎంతో హర్షాతిరేకాలతో, ఉత్సాహంగా జరిపారు. ప్లే గ్రూప్ నుండి 3వ తరగతి వరకు విద్యార్థులు అందరూ రంగులతో ఆడి, పరస్పర ప్రేమను,స్నేహాన్నిపంచుకున్నారు.ఈ వేడుకలు ఒక చిన్న సభతో ప్రారంభమయ్యాయి. ఇందులో ఉపాధ్యాయులు పిల్లలకు హెూలీ పండుగ గురించి వివరించారు. హెూలీ పండుగ అనేది మానవ సంబంధాల్లో ప్రేమను, స్నేహాన్ని, సమానత్వాన్ని చాటే పండుగగా ఉంది అనే సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎకో ఫ్రెండ్లీ హెూలీను నిర్వహించారు. విద్యార్థులు ప్రకృతి స్నేహపూర్వక రంగులు, పువ్వులతో హెూలీ ఆడి, అందరూ ఆనందాన్ని పంచుకున్నారు. ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి గులాబీ, పసుపు, ఆకుపచ్చ రంగులతో హెూలీ ఆడి, వారికి ప్రత్యేకమైన అనుభూతిని కలిగించారు.పిల్లలు హెూలీ ప్రత్యేక నృత్య ప్రదర్శనలు, పాటలు, చేతి చిత్రలేఖన పూల హెూలీ లాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. వారి ఉత్సాహంతో, సందడితో పాఠశాల ప్రాంగణం ఉల్లాసంగా మారింది.బచ్చన్ ప్లే స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు పిల్లలకు వారి కుటుంబ సభ్యులకు హెూలీశుభాకాంక్షలు తెలియజేశారు.పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, ఆనందంగా పండుగలు



జరుపుకోవాలనే సందేశాన్ని అందించారు.

# భద్రికోడు పెద్దింట్లమ్మ తల్లి జాతర మహెూత్సవం



**దెందులూరు మార్చి 13 నవభూమి :**గుండుగోలను శివారు గ్రామాల్లో పెద్దింట్లమ్మ గ్రామ దేవత అత్యంత ప్రసిద్ధి చెందినది. సుమారు 60 సంవత్సరాల క్రితం గుండుగోలను శివారు కోరుకొల్లు గ్రామపంచాయతీ పరిధిలోని భద్రికోడు గ్రామంలో వెలిసిన శ్రీ పెద్దింట్లమ్మ తల్లి జాతర మహెూత్సవం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మంతెన సుబ్బరాజు. వేముల మంద రామరాజు. చింతలపాటి సోమరాజు ముత్యాల వెంకటరామయ్య. దాట్ల సీతారామరాజు. చంటి రాజు తో పాటు పలువురు రాజులు శ్రీ పెద్దింట్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు జాతర సందర్భంగా చిత్రవిచిత్ర వేషాలతో బ్యాండు సన్నాయిలతో మంగళ వాయిద్యాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు గుండుగోలను. రత్నాపురం. కోరుకొల్లు. బద్రి గూడెం తో పాటు గ్రామాల్లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని బద్రికోడు శ్రీ పెద్దింట్లమ్మ తల్లిని గ్రామస్తులు వేడుకున్నారు.

# ఘనంగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు శాంతారామ్ జన్మదిన వేడుకలు

**దెందులూరు టీడీపీ నాయి బ్రాహ్మణ సాధికార సమితి ఆధ్వర్యంలో శాంతారాం జన్మదిన వేడుకలు**




**దెందులూరు మార్చి 13 నవభూమి :**తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం బీసీలు మరియు నాయి బ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని దానిలో భాగంగా దేశంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానము సభ్యులుగా మా నాయి బ్రాహ్మణ సంఘం నాయకులను ఎంపిక చేయడం ఉదాహరణని దెందులూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సాధికారిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ అన్నారు.పుట్టినరోజు జరుపుకుంటున్న టీటీడీ పాలకమండలి సభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సాధికార కమిటీ అధ్యక్షులు వైద్యం శాంత రామ్ పుట్టినరోజు సందర్భంగా దెందులూరు నియోజకవర్గ టిడిపి నాయి బ్రాహ్మణ సాధికారిక సంఘం అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వర కొండ టీటీడీ బోర్డు పాలకమండల సభ్యులు శాంతారామ్ క బొకేనా అందజేసి జన్మదిన శుభాకాంక్షలు లను కొప్పాక వెంకటేశ్వరరావు కొండ తెలిపారు అనంతరం పుట్టినరోజు కేకు కట్ చేసి శాంతారామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గుండుగొలను వంతెన నిర్మాణం పూర్తి చేయండి మహాప్రభో....

**3 సంవత్సరాలు దాటిన వద్ద నిర్మాణం పూర్తవదా**

**వంతెన సాధన కమిటీ కన్వీనర్ సుమన్ బాబు**





**దెందులూరు మార్చి 13 నవభూమి :**గత మూడేళ్లుగా నత్తనడకన సాగుతున్న గుండుగొలను వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గుండుగొలను వంతెన సాధన కమిటీ కన్వీనర్ టి సుమన్ బాబు డిమాండ్ చేసారు. గురువారం గుండుగొలను గ్రామంలో ఆయన మాట్లాడుతూ వంతెన నిర్మాణం జాప్యం అవడానికి కారణమైన కాంట్రాక్టరును బ్లాక్ లిస్టులో పెట్టేలా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. నిర్మాణం ఆలస్యం కావడంతో ఇప్పటి వరకు 23 మంది తీవ్రంగా గాయపడి, నలుగురు మృతికి కారణమైన కాంటాక్టర్ కు తక్షణమే డిస్మిస్ చేయాలని వాస్తవానికి ఆరు నెలల్లోనే వంతెన నిర్మాణం పూర్తి చేయాలని నిభంధనలు ఉన్నప్పటికి తీవ్ర నిర్లక్ష్యం చేసారని పేర్కొన్నారు. అన్ని అడ్డంకులనూ దాటి స్లాబ్ వేయటానికి సిద్ధంగా ఉన్నా కేంద్ర జల రవాణా శాఖ అనుమతులు నిరాకరణ పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని తక్షణమే అనుమతులు ఇచ్చి వంతెన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సుమన్ బాబు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# బాపట్ల పట్టణం పాత బస్టాండ్ వద్ద లారీ ఢీకొని మహిళ మృతి



**బాపట్ల -నవభూమి :** బాపట్ల పట్టణం పాత బస్టాండ్ వద్ద గురువారం ఉదయంలారీ ఢీకొని మహిళా మృతి చెందింది, రోడ్డుమీద వెళుతూ ఉండగా వెనుక వైపు నుంచి అతివేగంగా సిమెంటు లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు మహిళ ఎవరు అనేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బాడీని బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించడం జరిగింది,

## జాతీయ ఎస్సీ ,ఎస్టీ కమిషన్ ఇచ్చిన ఆదేశాలను

# సమగ్రంగా దర్యాప్తు జరపాలి

◆ **దోసపాడు దళితులకు అసైన్మెంట్ భూములు అప్పజెప్పాలి**



**దెందులూరు, మార్చి 13 నవభూమి :** దోసపాడు దళితులకు అసైన్మెంట్ భూములు 106.16 ఎకరాలు పేదలకు పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు.దోసపాడు దళితులు పేదలు తమకు న్యాయం చేయాలని గత ఐదేళ్లుగా పోరాడుతున్న పేదలకు న్యాయం జరగని పక్షంలో చివరకు జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్కు తమ సమస్యను పరిష్కరించాలని కోరగా కిందిస్థాయి నుంచి సమగ్ర రిపోర్టు కావాలని రెవెన్యూ శాఖ అధికారులకు తెలియజేయడం జరిగింది ఈసందర్భంగా గురువారంనాడు మండల రెవెన్యూ శాఖ అధికారులు దెందులూరు ఆర్ఐ మరియు దోస్పాడు విఆర్ఓ సమక్షంలో దర్యాప్తు చేపట్టారు. సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ దోసపాడు దళితులకు న్యాయం చేయాలని వారికి సంబంధించిన అసైన్మెంట్ సీలింగ్ భూములను వెంటనే అప్పజెప్పాలని గత ఐదు ఏళ్లనుండి పోరాడుతున్న పేదలకు పంచాల్సిన భూములు విషయంలో రెవెన్యూ అధికారులు తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. దోస్పాడు పేదలు కోరుకున్నట్లుగా అసలైన అసైన్దారులు వివరాలు రెవెన్యూ శాఖ అధికారులు నేటికీ బయట పెట్టకపోగా మాకు పైనుంచి ఎలాంటి ఆర్డర్లు ఇవ్వలేదని మాట మారుస్తున్నారని ఎద్దేవా చేశారు గతంలో ఈ మండలంలో పనిచేసిన తాసిల్దార్ ఈభూములు దోసపాడు దళితులు పేదలవే అని వారికి 1956 నుండి 70 వరకు వివిధసందర్భాల్లో డి.నమూనా పట్టాలు ఇచ్చి ఉన్నామని అధికారికంగా చెప్పినా నేటి తాసిల్దార్ ఆవిషయాలన్నీ పక్కన పెట్టేసి తన సొంత వ్యవహారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు జిల్లా జాయింట్ కలెక్టర్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను తుంగలో తొక్కి తన రాజకీయ బలాబలాలను దృష్టిలో పెట్టుకొని దోసపాడు దళితులకు అన్యాయం చేశారని మండిపడ్డారు జాయింట్ కలెక్టర్ కోర్టులో ఇచ్చిన తీర్పు లోకాయుక్త ఆర్డర్ తీర్పును అమలు చేయాల్సిన అధికారులే అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అసలైన ఎస్సైండ్ దారులకు ఇవ్వాల్సిన ఫ్యామిలీ సర్టిఫికెట్స్ వారి వారాసులుగా నిరూపించుకోవడానికి ఆధారమైన డేత్ సర్టిఫికెట్లను నేటికే పంచాయతీ,రెవెన్యూ శాఖ అధికారులు ఇవ్వకపోవడంవలన పేదలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని మండిపడ్డారు గత సంవత్సరం నుంచి జిల్లా రెవిన్యూ శాఖ అధికారులు మండల అధికారులు వాళ్ళ ఆఫీసుల చుట్టూ కాళ్లు అరిగేలా తిప్పించుకోవడంతో పాటు వారిని ఇబ్బందులకు భయభ్రాంతులకు గురి చేయటం అన్యాయం అన్నారు ఇలాంటి విషయాలలో రెవిన్యూ శాఖ అధికారులు నిక్కచ్చిగా వ్యవహరించాలని కోరారు పేదలకు సంబంధించిన హక్కు పత్రాలు ఫ్యామిలీ సర్టిఫికెట్లు వెంటనే మంజూరు చేసి దోసపాడు దళితులకు పేదలకు న్యాయం చేయాలని కోరారు లిజాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ఇచ్చిన రిపోర్టును బహిరంగపరచాలనిలి డిమాండ్ చేశారు అన్న వాస్తవ పరిస్థితిని ఎస్సీ ఎస్టీ కమిషన్కు పంపాలని భూస్వాములతో కుమ్మక్కై తప్పుడు రిపోర్టులు పంపితే సహించబోమని మరోసారి పెద్ద ఎత్తున పోరాడాల్సిన అవసరం వస్తుందన్నారు పేదలు ఇచ్చే సమాచారంతోపాటు వారికి ఇవ్వాల్సిన పట్టాలు వెంటనే ఇవ్వాలని పేదలకు న్యాయం చేయాలని సమగ్రంగా దర్యాప్తు చేసి దోసపాడు దళితులకు భూములు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాబోయే కాలంలో ఈ ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు డి నాగేంద్ర,పంతగాని ఆనందరావు దోసపాడు పోరాట నాయకులు సామ్యూల్,లక్ష్మి, మణి,మాణిక్యం,మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో ఆగిపోయిన

# టీడ్కో ఇళ్లను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు

◆ వైసిపి హయాంలో రద్దు చేసిన టిడ్కో ఇళ్లకు మళ్ళీ రీ టెండర్ పిలిచే అవకాశం ఏమైనా ఉందా?

◆ వైసిపి ప్రభుత్వ నిర్వహకం వల్ల సుమారు 6వేల కుటుంబాలు మొండి బకాయి పేరుతో బ్యాంకులు లోన్లు ఇచ్చే పరిస్థితి లేదు

◆ అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అనంతపురం మార్చి 13 నవభూమి :**వైసీపీ ప్రభుత్వ నిర్వాహకం వలన 2018 టిడిపి హయంలో మంజూరైన టిడ్కో ఇల్లు అర్ధాంతరంగా ఆగిపోయాయని , ఈ ప్రభుత్వంలోనైనా వాటి నిర్మాణాలనీ పూర్తి చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడ లో శాసనసభ సమావేశాల సందర్భంగా గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో పుట్టపర్తి టిట్కో ఇండ్ల నిర్మాణంపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రస్తావించారు. 2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో 16.35 ఎకరాలలో 1243 టిడ్కో ఇండ్లను మంజూరు చేశారు. అయితే ఆ తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 811 గృహాలను రద్దుచేసిందని వీటిలో 432 గృహాలను కట్టిస్తామని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. అందులో కేటగిరి వన్ కింద 80 శాతం కేటగిరి టు కింద 50% కేటగిరి 3క్రింద 20 శాతం పనులు పూర్తి చేసుకున్నాయని తెలిపారు. అయితే ఇండ్ల నిర్మాణం కోసం చాలా మంది లబ్ధిదారులు కట్టిన డిపాజిట్ల డబ్బులు కూడా వెనక్కి ఇవ్వలేదని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో టిడిపి హయాంలో మంజూరైన వాటిలో వైసిపి ప్రభుత్వం 811 గృహాలను రద్దు చేసిందని వాటికి ఈ ప్రభుత్వం రీటెండర్లు నిర్వహించి తిరిగి ఇల్లు కట్టించే అవకాశం ఏమైనా ఉందా అని ప్రభుత్వాన్ని కోరారు. గత వైసిపి ప్రభుత్వ మోసపూరిత వాగ్దాన నిర్వాహకం వల్ల సుమారు 6వేల కుటుంబాలు ప్రభుత్వానికి కట్టిన డిపాజిట్లు తిరిగి రాక పోవడమే కాకుండా ఇల్లు వారి పేరుపై మంజూరు కావడం వల్ల బ్యాంకు వాటికి ఇచ్చిన రుణాలు కట్టలేకపోవడం ప్రభుత్వం ఇల్లు కూడా ఇవ్వకపోవడంతో వారు ఇప్పుడు డిపార్టరుగా బ్యాంకులు మొండి బకాయిలు కింద చూపిస్తున్నాయని ఈ అంశాన్ని ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు .తిరిగి వారికి బ్యాంకులు రుణాలు ఇచ్చే పరిస్థితి లేదని అలాంటి వారినీ ఈ ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



ప్రభుత్వం ద్వారా పురపాలక శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకువచ్చారు. వైసిపి హయంలో కేటగిరి వారీగా విభజించి రూ.1 కే కొందరికి ఇల్లు ఇస్తామని ,మరో కేటగిరి వారికి 25000 లకే, 50 వేలు కట్టిన వారికి మరో కేటగిరి ప్రకారం ఇల్లు పూర్తి నిర్మాణ చేసి ఇస్తామని వైసిపి ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాల కారణంగా చాలామంది లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోయారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం గత టిడిపి హయాంలో మంజూరైన టిడ్కో ఇళ్లను సకాలంలో పూర్తి చేసి వాటిని లబ్ధిదారులకు అందించాలని కోరారు. అదేవిధంగా డిపాజిట్లు కట్టి బ్యాంకు లోన్లు కారణంగా ఇల్లు రాక బ్యాంకులో మొండి బకాయిలుగా ఉన్న లబ్ధిదారులను ప్రభుత్వం పరిశీలించి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఈ ప్రభుత్వం పై ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై మంత్రి నారాయణ స్పందిస్తూ ప్రభుత్వం తప్పకుండా టిట్కో ఇళ్లను సకాలంలో పూర్తి చేసి అర్హులైన ప్రజలకు అందజేస్తుందన్ని హామీ ఇచ్చారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి తో చర్చించి వారికి ఏ విధంగా న్యాయం చేయాలో తప్పకుండా ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని తెలిపారు.

# యువత జగన్మోహన్ రెడ్డి ఇంటి ముందు పోరు ధర్నా చేయాలి

◆ **టీడీపీ యూత్ నాయకుల ఆగ్రహం**



**కోసిగి.మార్చి13 (నవభూమి) :**మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంటి ముందు యువత పోరు ధర్నా చేయాలని కోసిగికి చెందిన టీడీపీ యువనాయకులు చింతలగెని నర్సారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రాలయం నియోజక ఇన్చార్జి ఆదేశాలు మేరకు మండల యువనాయకులు చింతలగేని నర్సారెడ్డి గురువారం నాడు కోసిగిలో విలేకరుల సమావేశం ఏర్పటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం యువతను జాబ్ క్యాలెండరు పేరిట మోసం చేసి, గద్దె దిగి,నేడు యువత పోరు అని కార్యక్రమం చేపట్టడం వైసిపి పార్టీకి చెల్లుతుందని టీడీపీ యువ నాయకులు చింతలగేని నర్సారెడ్డి ఆరోపించారు. వైసిపి యువత పోరు జగన్ రెడ్డి ఇంటి ముందు యువత పోరు ధర్నా చేయాలని ఎద్దేవా చేశారు.. గత వైసిపి ప్రభుత్వం హయంలో ఐదేళ్లుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,వసతి దీవెన,విద్యార్థులకు చెల్లించకుండా మోసం చేసింది జగన్ రెడ్డి కదా అని ఆయన ప్రశ్నించారు.నిజంగా నేడు వైసిపి నాయకులు పోరు చేయాల్సి వస్తె ముందుగా తాడేపల్లి ప్యాలస్ ముందు ధర్నా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు గడ్డ గోపాల్,సాతనూరు,రామిరెడ్డి,ఉప్పలపాటి అర్జున్ , ఐరనగల్లు నరసన్న తదితరులు పాల్గొన్నారు.

# నల్ల తామర పురుగులను తొలిదశలో నివారించాలి

**ఉద్యానవన శాఖ అధికారి లక్ష్మి**



**ఆత్మకూరు నవభూమి :**మామిడి రైతులు నల్ల తామర పురుగుల ను తొలిదశలో గుర్తించి నివారించాలని నిర్లక్ష్యం చేస్తే కాయలు నాణ్యత తగ్గి ఆదాయం కోల్పోతారని ఉద్యానవన శాఖ అధికారి లక్ష్మి తెలిపారు. ఆమేరకు ఆమె గురువారం మండలంలోని చిరమన గ్రామంలోని రైతుల మామిడి చెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మామిడిలో నల్ల తామర పురుగులు ఉన్నట్లు గుర్తించారు. ఈ పురుగుల నివారణకు కానుగ సోప్ 7.5గ్రామ్స్ పర్ లీటరు కు కలిపి పిచికారి చేయాలనీ తెలిపారు.నీలం, పసుపు రంగు జిగురు అట్టలు కనీసం చెట్టుకు ఒక అట్ట అమర్చడం వల్ల తెల్ల దోమ తామర పురుగుల ఉధృతిని తగ్గించవచ్చని తెలిపారు. తామర పురుగుల నివారణకు థయోమిత్క్షిం 25శాతం మందు 0.5మిల్లి లీటర్లు, సిప్రో నిల్ రెండు గ్రాములు లేదా స్పె నోసాడ్ 0.3ఎం ల్, లేదా అసిటా మాప్రెడ్ 0.3 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. తేనెమంచు పురుగుల నివారణకు బుప్రోబిన్ రెండు మిల్లీ లీటర్లు కలిపి పిచ్చిగారి చేయాలని తెలిపారు. అవసరమైన రైతులు వారి పరిధిలోని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చి రమన ఏ ఏ ఓ సంధ్యారాణి రైతులు పాల్గొన్నారు.

# భద్రాచలానికి పాదయాత్ర



**కుక్కునూరు మార్చి 13 (నవభూమి) విలేఖరి :-**అశ్వారావుపేట మండలం నందిపాడు,కుదుములపాడు గ్రామాల నుండి అదేవిధంగా కుకునూరు మండలం కొర్లగుంట గ్రామం నుండి రామ భక్తులు భద్రాచలం నకు గురువారం పాదయాత్రగా బయలుదేరారు. భద్రాచలం నందు శుక్రవారం జరుగు రాములవారి వసంతోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు స్వామివారికి నూతన వస్త్రాలు సమర్పించేందుకు తరలి వెళ్లారు.మార్గమధ్యలో రామభక్తులకు గ్రామస్తులు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఇంత మండు వేసవిలో కూడా సౌకర్యంగా లేని రోడ్డు మీద పాదయాత్ర గా వెళ్తున్న రామభక్తులను గ్రామస్తులు కొనియాడారు.

# గురుకుల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే

**సబ్ కలెక్టర్,వైద్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే**

**విద్యార్థులకు ఏ ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు చూసుకోవాలి**


**ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి**



**ఎమ్మిగనూరు, (నవభూమి) మార్చి13 :**బనవాసి గురుకుల బాలికల కళాశాల (ఏపీ ఆర్ జె సి ) విద్యార్థులు అస్వస్థకు గురై ఆసుపత్రికి చేరిన సంఘటన విషయం తెలిసిందే.ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సంబంధిత వైద్యులతో,సబ్ కలెక్టర్ తో చరవాణి ద్వారా జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం విద్యార్థులు బాగున్నారని,ఎలాంటి ఇబ్బందులు లేవని,ఎండ వేడిమికి కారణమని ఎమ్మెల్యే కి అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలం కారణంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు జ్వరంతో ఇబ్బంది పడుతూ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారని,వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. విద్యార్థులు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు తాగునీరు, ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం గురుకుల కళాశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు.వైద్యులు కూడా ఎప్పటికప్పుడు అన్ని చర్యలు చేపడుతున్నారని తెలిపారు.కావున విద్యార్థులు తల్లిదండ్రులు ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని సూచించారు.

# నలేకల్ సమీపంలోఎల్లెల్సీ కాలువలో కొట్టుకొచ్చిన శవం

**పెద్దకడబూరు మార్చ్ 13 (నవభూమి) :**పెద్దకడబూరు మండలం నౌలేకల్ సమీపంలోని ఎల్లెల్సీ కాలువలో గుర్తు తెలియని శవం గురువారం కొట్టుకొచ్చింది.కాలువలో ముళ్ల కంపలు అడ్డు రావడంతో శవం గ్రామ సమీపంలో నిలిచిపోవడంతో స్థానికులు గుర్తించారు. మృతుడు కాలువ ఎగువ ప్రాంతానికి చెందిన వ్యక్తి కావొచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# మెప్మా స్వయం సహాయక సంఘాలతో సమీక్ష నిర్వహించారు



**బాపట్ల -నవభూమి** :బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నందు ఈరోజు మధ్యాహ్నం మెప్మా స్వయం సహాయక సంఘాల రిసోర్స్ పర్సన్స్ లు మరియు సచివాలయ పర్యావరణ కార్యదర్శులతో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చేపట్టవలసిన కార్యక్రమాల గురించి వారితో చర్చించారు. ప్రతి ఇంటి యజమాని తడి చెత్త పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తరువాత మాత్రమే ఇచ్చే పద్ధతిని అవలంబించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పబ్లిక్ మార్కెట్ ను పరిశుభ్రంగా ఎప్పుడు ఉంచవలసినదిగా తెలియజేశారు. వార్డుల నందు గ్యాంగ్ వర్క్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అంతర్గత డ్రైనేజీల నందు పూడిక తీత పనులు చేపట్టాలని అన్నారు. పట్టణంలోని పార్కులను శుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు.మొక్కలు పెంచే విధంగా చర్యలు ప్రారంభించాలని సూచించారు. 100% డోర్ టు డోర్ కలెక్షన్ చేసి చెత్త రహిత బాపట్లగా తీర్చిదిద్దుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సకాలంలో పరిష్కరించాలన్నారు. స్వయం సహాయక గ్రూపు సభ్యులకు సమావేశాలు ఏర్పాటు చేసి ఈ స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ ప్రత్యేక కార్యక్రమము పై మెప్మా రిసోర్స్ పర్సన్లు మరియు సచివాలయ పర్యావరణ కార్యదర్శుల సమిష్టి సమన్వయంతో ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆయన అన్నారు.ఈ సమావేశము నందు మెప్మా సి.యం.యం . నర్రా సుబ్రహ్మణ్యం , శానిటరీ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసరావు గారు, పాల్గొన్నారు.

# యువత పేరుతో వైసీపీ కొత్త డ్రామాలకు తెర లేపింది

## మీరే ఫీజు బకాయిలు పెట్టి.. మళ్లీ నిరసనలు చేస్తారా

## వైసీపీ యువత పోరుపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం



**అనంతపురం మార్చి 13 నవభూమి** :అధికారంలో ఉన్నప్పుడు లక్షల కోట్లు అప్పులు చేసి.. ఇప్పుడు నిరసల పేరుతో వైసీపీ డ్రామాలు ఆడుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం వైసీపీ చేపట్టిన యువత పోరు కార్యక్రమంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన తర్వాత ఉనికి కోసం.. ఇలాంటి పెయిడ్ నిరసనలు చేస్తున్నారని విమర్శలు చేశారు. మీ పాలనలో విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారన్నారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిల్లో ఈ ఏడాది ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.788 కోట్లు చెల్లించిందన్నారు. ఇంకా వైసీపీ హయాంలో పేరుకుపోయిన బకాయిలను తెలుగుదేశం ప్రభుత్వంలో విడతల వారీగా చెల్లిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం అప్పులు చేసి ఖజానాను ఖాళీ చేసిందని, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి యువత పోరు పేరిట వీధి నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు సిద్ధంగా ఉన్నామని మా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారన్నారు. కానీ చర్చకు రాకుండా కేవలం నినాదాలు చేసి.. గందరగోళం సృష్టించారని..వైసీపీ ఎమ్మెల్సీలపై విమర్శలు చేశారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పనపై మాట్లాడేందుకు కూడా ప్రభుత్వం రెడీగా ఉందన్నారు. మొదట్లో ఫీజు పోరు అని.. ఆతర్వాత యువత పోరుగా మార్చారంటే.. అసలు ఏ అంశంపై పోరాడుతున్నారో వారికే స్పష్టత లేదన్నారు. పైగా అనంతపురంలో కొందరు నాయకులు తమ స్థాయి మరచి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ మాట్లాడుతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కచ్చితంగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తుందని, ఉద్యోగాలు కూడా కల్పిస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు..

# 14,15,16,తేదీల్లో 134వ అంబేద్కర్ జయంతి మహోత్సవాలు







**ఉప్పలగుప్తం (నవభూమి)** :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ పరిధి కామరాజుపేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి మహోత్సవాలు అంగర వైభవంగా జరుగుతాయని పేర్కొన్నారు 14 తేదీన ఉదయం బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు అనంతరం భారీ కేక్ కటింగ్, సాయంత్రం సంస్కృతి కార్యక్రమం 15 తేదీన రోజు ఉదయం బుద్ధుడు బోధన కార్యక్రమం జరుగుచున్నది 16వ తేదీన ఉదయం అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి గ్రామ పెద్దలు,వివిధ విద్యార్థులు గ్రామస్తులకు పూలమాల అలంకరణ జరుగుతున్నది ఉదయం11 గంటల భారీ అన్న సమధారణ కార్యక్రమం సంస్కృతి మ్యూజికల్ నైట్ కార్యక్రమం 1 గంటల నుండి ఉప్పలగుప్తం మండలం ఎమ్మార్వో పక్కనఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలదండ కార్యక్రమం అనంతరం భారీ ఊరేగింపు, తీన్మార్, డీజే, తాంబూలం, గారిడి వివిధ సంస్కృతి కార్యక్రమాలతో భారీ ఊరేగింపు జరుగుతున్నదని జై భీమ్ ఉత్సవ కమిటీ గ్రామ పెద్దలు నిర్ణయించినారు ఈ కార్యక్రమాన్ని అందరూ, విజయవంతం చేయాలని పత్రిక ప్రకటన తెలియజేశారు.

# టౌన్ బ్యాంకు సభ్యత్వం పొందిన ప్రతి వ్యక్తిని గౌరవిస్తాం: చైర్మన్ ప్రతాప్ ఉరుకుంద శెట్టి

**ఎమ్మిగనూరు,మార్చి13(నవభూమి)న్యూస్** :పట్టణ కేంద్రంలోని టౌన్ బ్యాంకు చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి మాట్లాడుతూ, ఎమ్మిగనూరు టౌన్ బ్యాంకు నందు గోపాల్ అనే వ్యక్తి బ్యాంకు లోన్ కోసం వచ్చారు. గోపాల్ ఎమ్మిగనూరు టౌన్ బ్యాంకు నందు రెండుసార్లు లోను పొందియున్నారు. నాకు బ్యాంకు లోన్ ఒక లక్ష20000 వేలు కావాలని అడిగారు. నీకు ఒక లక్ష 20000 రూపాయలు లోను రాదు , నీకు ముక్కలు సెంటుకు అంత లోను ఇవ్వలేమని, ఎమ్మిగనూరు టౌన్ బ్యాంకు నిబంధన ప్రకారము మేము ఇవ్వలేము అని టౌన్ బ్యాంక్ చైర్మన్ ప్రతాప్ ఉరుకుందశెట్టి చెప్పారు. బ్యాంకు లోన్ ఇచ్చేటప్పుడు కూడా వారు ఆస్తి వారి ఆదాయము చూసి ఇస్తాము అని తెలిపారు. గోపాల్ అనే వ్యక్తిని కులం మీద గాని వృత్తి పరంగా గానీ ఆయనని విమర్శించలేదని తెలిపారు. ఆయన ఏదో నామీద ఆరోపణ చేస్తూ తప్పుడు ప్రచారం తప్ప అది నిజం కాదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ నరసప్ప, డైరెక్టర్ సాలెం, డైరెక్టర్ దోమ భీమేష్, ఉప్పర రవికుమార్, వాల్మీకి రాజు, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్క పౌరుడు హెల్మెట్ ధరించి,

# సీటు బెల్టు వేసుకొని ప్రయాణించే విధంగా చూడాలి

◆ ప్రతి ఒక్కరూ డ్రైవింగ్స్ లైసెన్స్ తీసుకోవాలి ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, మార్చి 13 నవభూమి** :ప్రతి ఒక్క పౌరుడు హెల్మెట్ ధరించి, సీటు బెల్టు వేసుకొని ప్రయాణించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని ఆల్ ఇండియా రేడియో స్టేషన్ లో గురువారం ఉదయం 7:45 గంటల నుండి 8:15 గంటల వరకు నిర్వహించిన ఆకాశవాణి అనంత మిత్ర ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని జిల్లాలో రవాణా శాఖ సేవలపై మరియు సమస్యలపై నేరుగా ప్రజలకు జిల్లా కలెక్టర్ సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు పలు సమస్యలను తెలియజేయగా, రవాణా శాఖ సేవలపై మరియు సమస్యల పరిష్కారం నిమిత్తమే ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్స్ లైసెన్స్ తీసుకోవాలని ప్రతి ఒక్క పౌరుడు హెల్మెట్ ధరించి, సీటు బెల్టు వేసుకొని సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. ఈ సందర్భంగా ఫోన్ ద్వారా గార్లదిన్నె నుండి మహబూబ్ బాషా చిన్న చిన్న పిల్లలు వాహనాలు నడుపుతున్నారని, అలాగే ప్రమాదాల బారిన పడి ఆసుపత్రి పాలవుతున్నారని, వారు హెల్మెట్ లేకుండా లైసెన్స్ లేకుండా వాహన నడుపుతున్నారని, అది నేరమే కానీ వారిని పోలీసు వారు ఆపి ఫైన్ వేస్తున్నారని, ఆ ఫైన్ ను మీసేవ కేంద్రాల్లో కట్టాలని పంపడం వలన ఫైన్ రూపాయలు 130 వేస్తే దానిని మీసేవ కేంద్రాల్లో అదనంగా 30 రూపాయలు కట్టడం జరుగుతున్నదని, అలాకాకుండా వారికి ఒక యాప్ ఉన్నట్లయితే 30 రూపాయలు తగ్గుతుందని, ఈ సౌకర్యాన్ని కల్పించమని కోరడం జరిగింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి లైసెన్స్ తీసుకోవాలని, వీటిని ఉపయోగించడం వలన ఎలాంటి రుసుము కట్టనవసరం ఉండదని కదా, ఈ విషయాన్ని మీరు గమనించి ప్రతి ఒక్కరూ ఈ నియమాలను పాటిస్తే సురక్షితంగా ఉంటుందని, అలాగే తల్లితండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడానికి లేదని, అలా ఇచ్చి నట్లయితే తల్లితండ్రులు కూడా క్రైమ్ వారు అవుతారని, అలాగే తల్లిద ండ్రులకు స్టేషన్ పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతున్నదని, ఈ విషయమై ప్రభుత్వం రవాణా శాఖ అధికారులు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని, అలాగే మీరు కూడా సామాజిక బాధ్యతతో పిల్లలకు,తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందనితెలిపారు.అనంతపురం రూరల్ లోని ఆకుతోటపల్లి నుండి బాబు ఇంటెల్ కాలేజ్ రోడ్డులో స్కూల్స్, కాలేజీలు ఉండటం వలన రోడ్డు దాటుకోవడానికి చాలా ఇబ్బందిగా ఉందని డివైడర్లు, స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విషయమై రవాణా శాఖ, పోలీసు వారు కలిసి ఆ ప్రదేశాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.గార్లదిన్నె మండలం కోటంక వెంకట్రాముడు అనంతపురం నుండి కోటంక గ్రామానికి 2014లో రెండు బస్సులు ఈ ప్రాంతానికి ఉండేవని, ప్రస్తుతం విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం బస్సులు మాత్రమే నడుపుతున్నారని, 20 కిలోమీటర్లు పురుషులు బైకులలో వెళ్లడం జరుగుతున్నదని, మహిళలకు చాలా ఇబ్బందిగా ఉందని, ఇంకా అదనంగా బస్సులను ఈ ప్రాంతానికి నడపాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులు మీ ప్రాంతానికి పరిశీలించి అదనపు బస్సు అవసరమైనచో ఇంకొక బస్సును మీ ప్రాంతంలో నడిపేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా 17 మంది ఫోన్ ద్వారా పలు రకాల సమస్యలను జిల్లా కలెక్టర్ కు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటిసి వీర్రాజు, ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి తెలుగు మహిళా కవయిత్రి

# అతుకూరి మొల్లమాంబ జయంతి మహోత్సవం

◆ అతుకూరి మొల్లమాంబ రాయలసీమలో పుట్టడం.. తెలుగు భాష కోసం కృషి చేయడం మనందరికీ గర్వకారణం

◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, మార్చి13 నవభూమి** :జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో గురువారం అతుకూరి మొల్లమాంబ జయంతి మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, కుమ్మరి శాలివాహన వర్గాల నాయకులు, పెద్ద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ తో కలిసి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి అతుకూరి మొల్లమాంబ చిత్రపటానికి పూలువేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి .వినోద్ కుమార్. మాట్లాడుతూ..అతుకూరి మొల్లమాంబ రాయలసీమలో పుట్టడం తెలుగు భాష కోసం కృషి చేయడం మనందరికీ గర్వకారణం అని, మన జిల్లా అధికారులకు తెలుగులో లేఖలను పంపాలని, మాట్లాడాలని, పేద ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలుగును ఉపయోగించాలని తరచుగా చెప్పడం జరుగుతున్నదన్నారు. అలాగే ఈ రాష్ట్రానికి ఐఏఎస్ అధికారిగా పనిచేస్తూ దాదాపు ఐదు సంవత్సరాలు పూర్తయిందని, నేను అర్థం చేసుకున్నది తెలుగు మాట్లాడగలగాలి, తెలుగులో మాట్లాడేది అర్థం చేసుకునే విధంగా నేను తెలుగు భాషను నేర్చుకోవడం జరిగిందని, ఈ మూడు పనులు నేను చేయగలిగానని, అదేవిధంగా జిల్లాయంత్రాంగానికి తెలుగులోనే మాట్లాడడం తెలుగులోనే సమావేశాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలోనేను పర్యటించేటప్పుడు నా వద్దకు చాలా అర్జీలు వస్తాయని, వాటిలో తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ఉన్నటువంటి అర్జీలలో మొదటిగా నేను తెలుగులో రాసిన అర్జీలను ప్రాధాన్యత ఇస్తూ తెలుగులో వచ్చిన అర్జీలను మొదటగా ఎండార్స్మెంట్ చేయడం జరుగుతుందని, ముఖ్యంగా దీనిఉద్దేశంఏమంటే తెలుగులో రాసిన ప్రజలకు సేవ చేయాల్సిన అవసరం ఉందని భావిస్తానన్నారు. తర్వాత టైప్ చేసుకొని వచ్చిన వారికి, ఆ తర్వాత ఇంగ్లీషులో రాసిన వారికి ఇలాఎండార్స్మెంట్ చేయడం జరుగుతున్నదని, ఇలా ఏడు సంవత్సరాలుగా పాటిస్తూ ఉన్నామని, ఇలా అతుకూరి మొల్లమాంబ ఆలోచనలని తూచా తప్పకుండా పాటిస్తున్నామని, అలాగే అమలు పరుస్తామన్నారు. పూర్వం కాలంలో పెద్దలు, గొప్పవాళ్లు చదువుకున్న వాళ్ళు, మేధావులు ఎక్కువగా సంస్కృతం భాష మాట్లాడేవాళ్లని, సామాన్యులు మాత్రం తెలుగు మాట్లాడేవారని ఇలాంటి గొప్పరచయిత్రి అతుకూరి మొల్లమాంబ గారు మన రాష్ట్రంలో పుట్టి మన రాష్ట్రంలో చేసిన సేవలకు ఈరోజు తెలుగు భాష ను చూడగలుగుతున్నామని, అలాగేఅతుకూరి మొల్లమాంబ వారి జయంతిని జరుపుకోవడం, ఇతిహాసాల గురించి తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అలాగే ఈ సందర్భంగా వచ్చినటువంటి సంఘ నాయకులు, కుల పెద్దలు కొన్ని సమస్యలు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, బీసీ లోన్స్ ద్వారా బడ్జెట్ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన వాటిని పనులు ప్రారంభించిన తరువాత ఇంకనూ కావలసిన బడ్జెట్ ను ప్రభుత్వానికి నివేదికలు పంపి వచ్చే విధంగా చూస్తామని, అలాగే పీఎం విశ్వకర్మలో గురు శిష్య పద్ధతిలో కులవృత్తులను పెంపొందించుటకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, నైపుణ్య శిక్షణ పొందిన తర్వాత పరికరాలను ఇవ్వడం జరుగుతుందని, దాని తర్వాత ఇవ్వడం బ్యాంకు లోన్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా కుల పెద్దలు, సంఘ నాయకులు అందరికీ తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ పథకానికి పంచాయతీ స్థాయిలో పేరు నమోదు చేసుకున్న తర్వాత మా వద్దకు వస్తుందని, దానిని అప్రూవల్ చేయడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో ఎక్కువ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ చేపట్టడం జరుగుతుందని, ఇంకా అవసరమైతే మరిన్ని శిక్షణ ప్రదేశాలను పెంచడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లకు టార్గెట్లు ఇవ్వడం జరిగిందని, వాటి పూర్తి చేయుటకు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయగిరిజమ్మమాట్లాడుతూ.శ్రీ శ్రీ అతుకూరి మొల్లమాంబ రాయలసీమ ప్రాంతంలోని కడప జిల్లా గోపవరం మండలం, గోపవరం గ్రామం జన్మించి వాల్మీకి మహర్షి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులో కేవలం ఐదు రోజులలో రాసి ప్రతి ఒక్కరికి రామాయణాన్ని తెలుగులో అర్థమయ్యే విధంగా రచించారన్నారు. అటువంటి వారిని భవిష్యత్తు తరాల పిల్లలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. మహిళలు ఈ సమాజంలో ముందుకు రావడానికి ఎంతో కృషి చేస్తే గాని వారి అభివృద్ధి సాధించలేరని తెలిపారు. అలాగే ఈ సందర్భంగా కుమ్మర శాలివాహన వర్గాల ప్రజలు వారి కులవృత్తులలో చాలా ఇబ్బందులు వారికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశగా ప్రయత్నం చేసి వారికి ఎక్కువ రుణాలు ఇప్పించే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలను చేసిన విద్యార్థినీలకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డిఆర్ఓ ఏ. మలోల, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, కుమ్మర శాలివాహన స్టేట్ ప్రెసిడెంట్ ఓబుళపతి, జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, మరియు సంఘ నాయకులు ఓబులేసు, పోతులయ్య వెంకటరమణ, వి. రమణ, భానుకోట రామాంజనేయులు, గోపాల్, తదితర వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**బాపట్ల - నవభూమి** : నిరుపేద కుటుంబానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి చేదోడుగా నిలిచామని ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షుడు మద్దిబోయిన గోపి అన్నారు.బాపట్ల పట్టణం త్రవ్వగలవ రోడ్డు మహాలక్ష్మి చెట్టు వద్ద నివసిస్తున్న అల్లూరు పూర్ణ రాడ్ బెండిరగ్ కార్మికుడిగా పనిచేస్తూ అనారోగ్య కారణంతో మృతి చెందడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు గురువారం నిరుపేద కుటుంబానికి అర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి,ట్రెజరర్ జోగి సువర్ణరాజు,సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు,పులిపాటి రాజు,బీమా కోటేశ్వరరావు,షేక్ సుభాని తదితరులున్నారు.

# ఆత్మకూరు బస్టాండ్‌ను తొలగించండి.. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి

## నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూడండి

## శాసనమండలిలో గళంవిప్పిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు,మర్చి13,(నవభూమి):** నెల్లూరు నగరంలో ఉన్న ఆర్టీసీ/ ఆత్మకూరు బస్టాండ్ వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్యతో నగర ప్రజలు సతమతమవుతున్నారని..ఆర్టీసీ /ఆత్మకూరు బస్టాండ్‌ను తొలగించి.. ఆత్మకూరు బస్టాండ్ ను విశాలమైన ప్రాంతంలోకి తరలించి నూతన ఆత్మకూరు బస్టాండ్‌ని నిర్మించాలని శాసనమండలిలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కోరారు.ఏపీ శాసనమండలి సమావేశాలలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 2006 నుంచి నెల్లూరు నగరం విస్తరించి మహానగరంగా అభివృద్ధి చెందుతున్నందున నెల్లూరులో ట్రాఫిక్ సమస్య ఎక్కువైందన్నారు.నెల్లూరు నగరంలో ఉన్నటువంటి ఆర్టీసీ బస్టాండు,ఆత్మకూరు బస్టాండ్లను.. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా గతంలోనే వాటిని ఇతర ప్రాంతాలకు మార్చేందుకు ప్రణాళికలు రూపొందించారని తెలిపారు.కానీ ఇప్పటివరకు నూతన బస్టాండ్ల ఏర్పాటుకు అడుగు ముందుకు పడలేదన్నారు.నెల్లూరు నగరంలో ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ బస్టాండు,ఆత్మకూరు బస్టాండ్ ను నెల్లూరు నగరం వెలుపల నూతన బస్టాండ్ లను నిర్మించి వాటిని అక్కడికి తరలించాలని కోరారు.ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ బస్టాండ్,ఆత్మకూరు బస్టాండ్లను సిటీ బస్టాండ్లుగా వినియోగించుకుంటే.. ట్రాఫిక్ సమస్యను నివారించవచ్చని ప్రభుత్వానికి తెలియజేశారు.

# భూముల వివాదాల పరిష్కారానికి కృషి చేయండి

## అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్





**నెల్లూరు,మార్చి13,(నవభూమి)**:ప్రస్తుతం జరుగుతున్న రీసర్వే లో అటవీ అధికారులు భాగస్వాములైఆయా భూముల వివాదాల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ కోరారు.గురువారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో అటవీ,వన్యప్రాణుల రక్షణపై సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.తోలుత సమావేశ ఉద్దేశాలను జిల్లా అటవీ శాఖాధికారి మహబూబ్ భాషా వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూవివాదాల విషయమై రెవిన్యూ, అటవీ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టాలన్నారు.ప్రస్తుతం జరుగుతున్న రీసర్వే లో అవసరమైన గ్రామాల్లో అటవీ అధికారులు సైతం హాజరై భూసమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.అదేవిధంగా ఆక్రమణకు గురైన అటవీ భూముల విషయంలో కోర్టు ఆదేశాల మేరకు చర్యలు చేపట్టాలన్నారు.నిర్మాణాలు చేపట్టిన ఆక్రమణ ప్రాంతాల్లో తొందరపడి చర్యలు తీసుకోవద్దని సూచించారు.అదేవిధంగా నగరవనాల అభివృద్ధి గురించి చర్చిస్తూ, నెల్లూరు నగరంలోని నగరవనానికి వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు సందర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలోని మిగతా నగరవనాలను కూడా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, ఆర్డీవోలు అనూష,పావని, వంశీకృష్ణ,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పరిమళ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో నగరాన్ని అభివృద్ధి పథంలోకి నడుపుతాం

◆ కౌన్సిల్ సమావేశంలో మేయర్ స్రవంతి

**నెల్లూరు,మర్చి 13,(నవభూమి)**:నెల్లూరు జిల్లాకు చెందిన అందరు ప్రజా ప్రతినిధుల సహకారంతో, నెల్లూరు నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారుల పర్యవేక్షణలో నగరాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తామని కార్పొరేషన్ మేయర్ పొట్లూరి స్రవంతి పేర్కొన్నారు.నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలామ్ కౌన్సిల్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు.మేయర్ స్రవంతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నగర పాలక సంస్థ అన్ని డివిజనుల కౌన్సిల్ సభ్యుల సమక్షంలో 68 మెయిన్ అజెండా,15 సప్లిమెంటరీ అజెండా,8 టేబుల్ అజెండాలుగా మొత్తం ప్రవేశపెట్టిన 91 తీర్మానాలను అజెండాగా ప్రకటించగా,అందులో 2 వాయిదా పడగా,89 తీర్మానాలను కౌన్సిల్ ఆమోదించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ పనులు ప్రణాళికాబద్ధంగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు.కార్పొరేషన్ కమిషనర్,అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో పాటు నగర ప్రజలందరి సహకారంతో నెల్లూరు నగర పాలక సంస్థ ఉన్నతి సాధించేలా సమన్వయంగా కృషి చేస్తామని మేయర్ ఆకాంక్షించారు.అనంతరం ప్రజా ప్రతినిధులు తమ డివిజన్ల పరిధిలో ప్రస్తావించిన పారిశుద్ధ్య నిర్వహణ,డ్రైను కాలువల పూడికతీత, దోమల నిర్మూలన,కుక్కలు,పందులు,పశువుల నియంత్రణతో పాటు స్థానిక సమస్యలను, వివిధ అంశాలను పరిష్కరించేందుకు కార్పొరేషన్ అధికారులు పూర్తి స్థాయిలో కృషి చేయాలని మేయర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్,సయ్యద్ తహసీన్,నగర పాలక సంస్థ అన్ని డివిజనుల కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు,కమిషనర్ సూర్య తేజ,నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in


# చలో పిఠాపురం జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

**బాపట్ల -నవభూమి :** జయ కేతనం చలో పిఠాపురం చిత్రాడ లో జరుగు జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి కోరారు.?పటేల్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో చలో పిఠాపురం పోస్టర్ ను జనసేన పార్టీ నాయకులు అఖండ ఫౌండేషన్ చైర్మన్ విన్నకోట సురేష్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తొ కలసి ఆవిష్కరించారు. ?ఈ సందర్భంగా తులసి కుమారి మాట్లాడుతూ జనసేనా పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 14 వ తేదీన పిఠాపురం చిత్రాడ లో జరగబోయే జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ సభ కి బాపట్ల నియోజక వర్గం నుంచి పార్టీ సభ్యులకు, మండల అధ్యక్షులు, మండల కార్యవర్గ సభ్యులు, గ్రామ అధ్యక్షులు,గ్రామ పార్టీ నాయకులు, పట్టణ పార్టీ నాయకులు, జన సైనికులు వీర మహిళలు ప్రతి ఒక్కరు పాల్గొని జనసేన పార్టీ ఆవిర్భావ సభ వియవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో , కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల పట్టణ జనసేన పార్టీ నాయకులు కామిశెట్టి సాయిబాబు, కారుమూరి ఆంజనేష్, పసుపులేటి మహేష్ ,?మదసాని బాలాజీ, ,దాసరి వినోద్,టీ సాగర్,?, సిహెచ్ వంశీ సిహెచ్ సాయి డి బాల కోటేశ్వరరావు డి కిషోర్ బాపట్ల పట్టణ మహిళా నాయకురాలు కామిశెట్టి శివ



పార్టీ తదితరులు చలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూలులో 6వ తరగతికి ప్రవేశాలు దరఖాస్తు చేసుకోండి

**13వ తారీకులోగా దరఖాస్తు చేసుకోవాలి**

**మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రంగన్న వెల్లడి**




**పెద్దకడబూరు మార్చి 13 (నవభూమి) :** పెద్దకడబూరు మండల కేంద్రంలోని స్థానిక ఏపీ మోడల్ స్కూలులో 2025-26 సంబంధించి 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు ప్రిన్సిపల్ రంగన్న గురువారం ఒక ప్రకటనలో పత్రిక విలేకరులకు తెలిపారు.ఏదైనా గుర్తింపు పొందిన పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈనెల 13వ తారీకు లోగా దరఖాస్తు చేసుకోవాలి. వాటి జిరాక్స్ ప్రతులను పాఠశాలలో సమర్పించాలన్నారు.ఏప్రిల్ 20న మోడల్ స్కూలులో ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.ఈ పరీక్షలో పాస్ అయిన వారికి మాత్రమే సీటు దొరుకుతుందని అలాగే మార్కుల గ్రేడ్ అనుసరించి స్కూల్ లోకి జాయిన్ చేసుకున్నట్లు తెలిపారు.

## చిన్నతుంబళం గ్రామానికి చెందిన వలస కూలీ గుండెపోటుతో మృతి

**మట్టి ఖర్చులకు టిడిపి నేతలు**

**5000 రూపాయలు ఆర్థిక సహాయం**

**మృతి చెందిన వ్యక్తి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**



**పెద్దకడబూరు మార్చి 13 (నవభూమి) :** పెద్దకడబూరు మండలం చిన్నతుంబళానికి చెందిన నరసప్ప అనే వలస కూలీ బెంగళూరుకు వలస వెళ్లి గుండెపోటుతో మృతి చెందారు.అక్కడ సిమెంటు పని చేస్తుండగా అకస్మికంగా గుండెపోటు సంభవించి కుప్పకూలి మృతి చెందారు.గురువారం చిన్నతుంబళానికి తెచ్చిన నరసప్ప మృతదేహానికి టీడీపీ నేతలు వీరేశ్ గౌడ్,సిద్దప్ప గౌడ్,ఈరన్న,నారాయణ,చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించి మట్టి ఖర్చులకు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.హఠాత్తుగా మరణ వార్త వినగానే ఎస్సీ కాలనీలో కన్నీటి రోదనలు అంటుకున్నాయి మృతునికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు మృతి చెందిన వ్యక్తి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎస్సీ కాలనీవాసులు కన్నీరు పెట్టుకున్నారు.

## 6 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత





**రావులపాలెం మార్చి 13 నవభూమి :** రావులపాలెం మండలం రావులపాడు గ్రామ పరిధిలో 6 టన్ను ల పీడీఎఫ్ (రేషన్) బియ్యం స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాయుడు రాము తెలిపారు.పొడగట్లపల్లి వెళ్ళే మా ర్గంలో రేషన్ బియ్యం లోడింగ్ జరుగుతుందని వచ్చిన సమాచారం తో ఎస్ఐ రాము ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేశారు.ఈ సందర్భంగా వారిలో కి ఎగుమతి చేస్తున్న 6టన్నుల బియ్యం రేషన్ బియ్యం గా గుర్తించి స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేశారు.

## జంపాపురంలో ఉద్యోగుల ఆధ్వర్యంలో డివిజనల్ స్థాయి ఖోఖో పోటీలు

**కోసిగి.మార్చి13 (నవభూమి) :** కోసిగి మండలం పరిధిలోని జంపాపురం గ్రామంలో జరిగిన శ్రీ బసవేశ్వరస్వామి జాతర, సుంకులమ్మ దేవర పండుగలు పురస్కరించుకుని గ్రామంలో ని ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డివిజనల్ స్థాయి ఖోఖో పోటీలు పనిర్వహించారు..ఈ పోటీలను,ముఖ్య అతిథులుగా హాజరైన కోసిగి హైస్కూల్ ప్రధానోపా ధ్యాయులు ఖలీల్ అహ్మద్ పిడి రాజారాం మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు లు హాజరై పోటీలను ప్రారంభించడం జరిగింది.క్రీడా పోటీలకు మొత్తం 14 జట్లు పాల్గొనగా ఇందులో బాలుర విభాగంలో కోసిగి బాయ్స్ హై స్కూల్ మొదటి స్థానం మరియు వందగల్లు కైవసం చేసుకున్నాయి. అదేవిధంగా బాలికల విభాగంలో పెద్ద తుంబలం తిక్కయ్య ఉద్యోగులు మొదటి స్తానం సాధించగా కేజీబీవీ కోసిగి ద్వితీయ స్థానం సాధించడం జరిగింది. గెలుపొందిన జట్లకు వ్యక్తిగత కప్పులను అందించడం జరిగింది. ఈ క్రీడా పోటీలలో పాఠశాల పీడి రామచంద్ర జంపాపురం ఉద్యోగులు వీఆర్వో బసవరాజు తిక్కయ్య జి బసవరాజు చెన్న బసవ లక్ష్మన్న నాగరాజు మరియు ఇతర ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.



## 2030 నాటికి మూడు వేల టన్నుల

# గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతే లక్ష్యం

- ◆ ఆంధ్రప్రదేశ్‌లో మొదటిగా విద్యుత్ సంస్కరణలు అమలు చేసింది టీడీపీనే ◆ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ◆ రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్లతో రైతులకు లబ్ధి



**అమరావతి, మార్చి 13 (నవభూమి) :** దేశంలో విద్యుత్ సంస్కరణలను మొదటిసారి అమలు చేసింది తెలుగుదేశం పార్టీనే అని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఏపీ అసెంబ్లీలో పేర్కొన్నారు. శాసనసభలో విద్యుత్ శాఖపై జరిగిన లఘు చర్చలో భాగంగా గురువారం ఆయన సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు విషయాలను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గౌరవ సభ్యులకు వివరించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాతే ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ సంస్కరణలను ప్రారంభమయ్యాయని వెల్లడించారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా ఈఆర్సీ ని తీసుకువచ్చింది కూడా ఏపీనే అని ఈ సందర్భంగా తెలిపారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. 1.85 లక్షల కోట్ల పెట్టుబడితో తో అనకాపల్లి జిల్లా పూడిమడకలో 1,200 ఎకరాల్లో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టును ఎన్టీపీసీ, నెడ్ క్యాప్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న పేర్కొన్నారు. 2030 సంవత్సరం నాటికి మూడు వేల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, ఎగుమతి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు మంత్రి వివరించారు. రిలయన్స్ సంస్థ రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సీబీజీ ప్లాంట్ల నిర్మాణంతో రాష్ట్రంలోని రైతులకు మరింత లబ్ధి చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు. టాటా రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ తో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంత్రి నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో ఒప్పందం చేసుకున్న విషయాన్ని మంత్రి ఈ మేరకు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో రూ. 49 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 7000 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీని ద్వారా వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాము. అదే విధంగా బ్యాటరీ స్టోరేజ్ సిస్టంను రాష్ట్రంలో తొలిసారి ప్రవేశపెడుతున్నట్లు మంత్రి ప్రకటించారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం 55 సబ్ స్టేషన్లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్నట్లు మంత్రి సభలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏటా 6శాతం విద్యుత్ వినియోగం పెరుగుతుందని, ఆ వినియోగానికి సమానమైన విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను ఒక్క రూపాయి కూడా పెంచ లేదన్నారు. ఏపీ జెన్కో ద్వారా రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. తద్వారా విద్యుత్ కొనుగోళ్లను కూడా 60 శాతానికి తగ్గించామని పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ పథకం వద్దని జగన్మోహన్ రెడ్డి కేంద్రానికి లేఖ రాస్తే... సూర్యఘర్ పథకం ద్వారా మరిన్ని కనెక్షన్లు కావాలని ప్రధాన మంత్రికి లేఖ రాసిన ఘనత సీఎం చంద్రబాబుది అన్నారు. అదే విధంగా పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నామన్నారు. మొత్తం 4.5 లక్షల పీఎం కుసుమ్ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. వైసీపీ ప్రభుత్వంలో 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాలు మోపారని ఆయన స్పష్టం చేశారు. జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం... లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఒక్క ఎకరాకూ.. చుక్క నీరు కూడా ఇవ్వలేదన్నారు. అదే విధంగా ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాలపై జిల్లా ఎస్పీలతో చర్చించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ వ్యవస్థను సర్వ నాశనం చేసిన జగన్, వైసీపీ నేతలు ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖకు సంబంధించి గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చిన అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## బారాషహీద్ దర్గాను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం

- ◆ నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓఆనంద్ ◆ నెల్లూరు రూరల్ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న శ్రీధర్‌రెడ్డి::అబ్దుల్ అజీజ్
- ◆ బారాషహీద్ దర్గా ఉత్తర,దక్షిణ ముఖద్వారాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- ◆ రొట్టెల పండుగ నాటికి ఆర్చి నిర్మాణాలు పూర్తి : ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి





**నెల్లూరు,మార్చి 13,(నవభూమి)::** దక్షిణ భారతదేశంలోనే గొప్ప పర్యాటక కేంద్రంగా బారాషహీద్ దర్గాను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. బుధవారం సాయంత్రం బారాషహీద్ దర్గా ఉత్తర,దక్షిణ ముఖద్వారాల నిర్మాణ పనులకు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, కమిషనర్ సూర్యతేజతో కలిసి కలెక్టర్ శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నుడా,మున్సిపల్ కార్పొరేషన్‌లో అందుబాటులో వున్న నిధులను వినియోగించి దర్గా ఆర్చి నిర్మాణ పనులు మొదలుపెడుతున్నట్లు చెప్పారు.దక్షిణ భారతదేశంలోనే గొప్ప పర్యాటక కేంద్రంగా బారాషహీద్ దర్గా సమగ్ర అభివృద్ధికి పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేసి,టూరిజం డిపార్టుమెంటుకు పంపనున్నట్లు చెప్పారు.దర్గాలో మసీదు నిర్మాణానికి ముఖ్యమంత్రి మంజూరు చేసిన 5కోట్ల నిధుల మంజూరుకు కూడా కృషి చేస్తున్నట్లు చెప్పారు.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ 85లక్షలతో ఆర్చి నిర్మాణ పనులను తమ ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు.రొట్టెలపండుగ నాటికి ఈ ఆర్చి నిర్మాణాలు పూర్తి చేసి దర్గాకు సరికొత్త శోభన తీసుకొచ్చేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు.మసీదు నిర్మాణానికి కూడా నిధుల మంజూరుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.ఈ ఆర్చి నిర్మాణాలకు నిధుల మంజూరుకు కృషి చేసిన కలెక్టర్,కమిషనర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు ఎక్కడి నుంచైనా నిధులు తెచ్చి నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు.కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి రాష్ట్రంలోనే నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నెంబర్‌వన్ గా నిలుపుతాడన్నారు.బారాషహీద్ దర్గా అభివృద్ధికి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనల మేరకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంచాలి



**బాపట్ల - నవభూమి :** స్వచ్ఛాంధ్ర కార్యక్రమంతో పర్యావరణాన్ని పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహణపై జిల్లా అధికారులు,మండల ప్రత్యేక అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు.పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ఉద్గారాలను పూర్తిగా నిషేధించాలని కలెక్టర్ చెప్పారు.ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, విక్రయాలను సైతం అరికట్టాలన్నారు.భూమిలో కుళ్లిపోయే పదార్థాలను మాత్రమే వినియోగించాలని కలెక్టర్ చెప్పారు.స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం ఒక అంశాన్ని ప్రామాణికంగా తీసుకుని పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు.కాలుష్యంతో దెబ్బతింటున్న పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు.ఈనెల 15వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఇందు కొరకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు,పరిశ్రమలు,ఆర్టీసీ బస్టాండ్,కూరగాయలు మార్కెట్,మార్కెట్ యార్డు,రైతు బజార్లు,దేవాలయాలు,పర్యాటక ప్రాంతాలు,ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు,ప్రధాన కూడళ్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు.స్వచ్ఛాంధ్ర జిల్లాస్థాయి కార్యక్రమం సూర్యలంక బీచ్ వద్ద శనివారం ఉదయం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు.ప్రజలలో విస్తృతమైన ప్రచారం చేయలన్నారు.పారిశుద్ధ్య కార్యక్రమాల ద్వారా పర్యావరణాన్నికి, ప్రజలకు కలిగే మేలుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రతి గ్రామంలో తాగునీటి చెరువులన్ని ఈ కార్యక్రమంతో పరిశుభ్రపరచాలన్నారు. పర్యావరణానికి హాని లేని వస్తువులను మాత్రమే ప్రజలు వినియోగించేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భూమిలో కలిసిపోయే పదార్థాలకు మాత్రమే ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టే ఈ కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు.వారు నిర్వహించే కార్యక్రమాలకు ఫోటోలు తీసి స్వచ్ఛాంధ్ర వెబ్ సైట్‌లో నిక్షిప్తం చేయాలన్నారు.ఈ కార్యక్రమాలపై రాష్ట్రస్థాయిలోనూ పర్యవేక్షణ ఉంటుందని వివరించారు.శ్రద్ధతో నిక్కచ్చిగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,సీపీఓ కె.శ్రీనివాసరావు,జిల్లా అధికారులు,ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## కోసిగిలో ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు



**కోసిగి.మార్చి13 (నవభూమి):** రామాయణంను తెలుగులో వ్రాసిన కవయిత్రి శాలివాహన మొల్లమాంబ (కుమ్మరి మొల్ల) జీవితం బిసిలకు స్ఫూర్తిదాయకమని మంత్రాలయం నియోజకవర్గ బిసి విభాగం అధ్యక్షులు నాడిగేని నాగరాజు కొనియాడారు. వైఎస్సీపీ అధినేత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి జిల్లా కార్యదర్శి మురళీ మోహన్ రెడ్డి ల ఆదేశాల మేరకు గురువారం నాడు యంపిపి ఈరన్నతో పాటు బిసి నాయకుల ఆధ్వర్యంలో మొల్ల జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ,మన జగనన్న ప్రభుత్వంలో బిసిలకు పెద్దపీట వేయడం జరిగిందని, జీవో నెంబర్ 99 ద్వారా కవయిత్రి మొల్ల జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ విభాగం అధ్యక్షులు షంషుద్దీన్,ముకుంద కృష్ణమూర్తి, కాంట్రాక్టు నాగరాజు,బుళ్ళి నరసింహులు,గానుగ వీరాస్వామి,కొరివి నాగరాజు, చింతకుంట ఈరన్న,పి వెంకటేష్,బి రామయ్య,యన్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్‌సెక్యూరిటీపై విజయవంతంగా ముగిసిన 2 రోజుల వర్క్‌షాప్



**అనంతపురం మార్చి 13. నవభూమి :** పివికెకె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురం లో "భవిష్యత్ భద్రత కోసం సైబర్‌సెక్యూరిటీ వ్యూహాలు సంఘటనల ప్రతిస్పందన" అనే సైబర్‌సెక్యూరిటీ అంశంపై రెండు రోజుల వర్క్ షాప్ విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సదస్సుకు విష్ణువర్ధన్ చంద్రుపట్ల, ప్రిన్సిపల్ సెక్యూరిటీ సీటి ఇ ఏం ఆర్కిటెక్ట్, నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్, న్యు ఢిల్లీ , ఈ సెమినార్‌లో ముఖ్య వక్తగా పాల్గొని, సైబర్‌సెక్యూరిటీ అనేది కేవలం ఐటి రంగం మాత్రమే కాకుండా, ప్రతీ రంగంలో ఒక కీలక అంశంగా మారిందని వివరించారు. సైబర్ టెర్రరిజం, డేటా దోపిడీ, మరియు మల్వేర్ దాడుల వంటి సైబర్-రిస్క్ పెరుగుతున్న నేపథ్యంలో, సైబర్‌సెక్యూరిటీ వ్యూహాలు కేవలం టెక్నికల్ పరిష్కారాలు మాత్రమే కాకుండా, సంస్థలపై సైబర్ దాడుల ప్రభావం తగ్గించడానికి తగిన జాగ్రత్తలు ఉత్తమ సాధనాలను అమలు చేయడం అనివార్యమని ఆయన చెప్పారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు మాట్లాడుతూ " సెక్యూరిటీ రంగంలో ఉన్న కొత్త అవగాహనలు ఈ సెమినార్ ద్వారా విద్యార్థులకి శక్తివంతమైన టూల్స్, అలాగే సైబర్-భద్రతకు సంబంధించి వెతికే ఛాలెంజ్‌లను ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై అవగాహన ఇచ్చింది అని, సదస్సు విజయవంతంగా నిర్వహించడంలో, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం మరియు కెరీర్ గైడెన్స్ సెల్ కీలకపాత్ర పోషించారు. వారి అనుభవంతో, ఈ కార్యక్రమం కేవలం జ్ఞానాన్ని పెంచడమే కాకుండా, సైబర్ భద్రత పరంగా ప్రాముఖ్యతను విద్యార్థుల మనస్సులో సెట్ చేయడానికి వీలు కల్పించింది" అని తెలిపారు. కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ మట్లాడుతూ " సైబర్ భద్రతా రంగంలో మా విద్యార్థులకి అత్యున్నతమైన శిక్షణ అందించడం, వారిని భవిష్యత్తులో రాబోయే సైబర్ సవాళ్లకు మరింత సిద్ధంగా చేయడం మన సంస్థ లక్ష్యం.అని తెలిపారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డా,దీప్తి జోర్దాన, కార్పోరేట్ ట్రైనర్ వహీదా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ఆకట్టుకునే విధంగా మొల్ల రామాయణాం

**జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి**

**బాపట్ల -నవభూమి :** సామాన్య ప్రజలను ఆకట్టుకునే విధంగా మొల్ల రామాయణాన్ని రచించారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో కవియిత్రి ఆతుకూరి మొల్లమాంభ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొల్లమాంభ కడప జిల్లా బద్వేలు గ్రామంలో జన్మించారని ఆయన అన్నారు.మొల్ల అంటే జాస్మిన్ అని అర్థమని ఇది దేవునికి ఇష్టమైన పువ్వుని ఆయన అన్నారు.కవిత్రి ఆతుకూరి మొల్లమాంబ రచించిన మొల్ల రామాయణం ఎంతో సరళంగా ఉంటుందని ఆయన అన్నారు.మొల్ల రామాయణంలో చాలా సరళమైన తెలుగు పదాలను ఉపయోగించి సంస్కృత పదాలను తక్కువగా వినియోగించారన్నారు.మల్ల కవిత్వం నాలుకపై తేనెలా ఉంటుందని తేనె నాలుకకు తగిలిన వెంటనే అనుభూతి చెందినట్లుగానే ఉంటుందన్నారు.మొల్ల శ్రీనాథ,విజయనగర సామ్రాజ్యంలోని కవులకు సమకాలి కురాలుగా నిలి చారన్నారు.స్వేచ్ఛ సమానత్వం లేని రోజుల్లో బాగా చదువుకొని మల్ల రామాయణాన్ని రచించారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి.జి గంగాధర్ గౌడ్,జిల్లా వెనుకబడిన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల,జిల్లా పౌర సంబంధాల అధికారి మోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా అంతర్జాతీయ మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్స్ డే



**అనంతపురం-మార్చి 13 నవభూమి** :అంతర్జాతీయ మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్స్ డే” సందర్భంగా గురువారం అనంతపురం జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు పి. శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నిషన్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి, జిల్లా మలేరియా అధికారి ఓబులు పాల్గొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి కేక్ కటింగ్ చేసి ల్యాబ్ టెక్నీషియన్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్స్, లాబ్ టెక్నీషియన్స్ నే జోనల్ కేడర్గా మార్పు చేయాలని ,కాంట్రాక్టు ఉద్యోగులకి 100% వేతనాలు ఇవ్వాలని,యుపిఎస్సి లో పనిచేస్తున్నటువంటి ఎన్.హెచ్.ఎం ల్యాబ్ టెక్నీషియన్స్ కు వేతనాలు పెంచాలని కోరారు.డాక్టర్ ఈబీ దేవి మాట్లాడుతూ మీ సమస్యల సాధన కోసం నా వంతు ప్రయత్నం చేస్తానని తెలపడం జరిగింది. అలాగే జిల్లా మలేరియా అధికారి ఓబులు లాబ్ టెక్నీషియన్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్ గిరిజ మనోహర్, డిఎంహెచ్వో ఆఫీస్ సిబ్బంది, జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ ఎస్ వేణుగోపాల్,ఉపాధ్యక్షులు రవీంద్ర ,శ్రీనివాస్ రెడ్డి, శరత్ బాబు, శివకృష్ణ సుదర్శన్ రెడ్డి , నాగరాజు, కరుణ, రవి కిరణా?, శశికళ తదితర ల్యాబ్ టెక్నీషియన్ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం

### రవాణా అధికారి ఎం శ్రీనివాసరావు



**అమలాపురం మార్చి 13. నవభూమి ప్రతినిధి** :రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శ్రీనివాస రావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎస్.ఎస్.సి (పదో తరగతి) పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కేవలం వారి హాల్ టికెట్ ఆధారంగా ఏ విధమైన బస్సు పాస్ లేకపోయినా కూడా అల్ట్రా పల్లె వెలుగు బస్సులలో ఈ నెల 17 వ తేదీ నుండి 31 వ తేదీ వరుకు పదో తరగతి పరీక్షలు ఉన్న రోజులలో ఈ ఉచిత ప్రయాణం చేయవచ్చునని ఆయన తెలిపారు. పరీక్ష జరిగే సమయంలోనే పదవ తరగతి విద్యార్థులు బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయువచ్చునని కోనసీమ జిల్లా పరిధిలోని విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చునిజిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శ్రీనివాస రావు అన్నారు.

## జిల్లాలో పకడ్బందీగా 10వ తరగతి పరీక్షలు

### జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం



**బాపట్ల -నవభూమి** : జిల్లాలో పకడ్బందీగా 10వ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా విద్యా శాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం తెలిపారు.జిల్లాలో 103 కేంద్రాలలో 16,799 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు.ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్నాయన్నారు. జిల్లాలో మొత్తం 16,799 కాగా వారిలో 8482 విద్యార్థులు,విద్యార్థినిలు 8317 మంది విద్యార్థులు 103 పరీక్ష కేంద్రలలో పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు కావలసిన త్రాగు నీరు,విద్యుత్, టాయిలేట్,మెడికల్ సౌకర్యం మొదలగు వసతులు కల్పించినట్లు తెలిపారు.ప్రతి విద్యార్థికి వారి హాల్టికెట్పై ఆర్టిసి బస్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, సకాలంలో బస్సులు త్రిప్పే విధంగా తగు సూచనలు చేశామని తెలిపారు.కలెక్టర్ అదేశానుసారం సమస్యాత్మక కేంద్రల వద్ద 144 సెక్షన్ విధించి సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేశామన్నారు.పరీక్షా కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి జిరాక్స్ షాప్లు ఉండకూడదని తెలిపారు.

## మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవికి తాండ్ర నామినేషన్ దాఖలు



**బాపట్ల - నవభూమి** : రాష్ట్ర మాజీ సైనికుల ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్ష పదవికి మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి సూరెడ్డి శివకుమార్లు నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా తాండ్ర మాట్లడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి సారి ఎన్నికల ద్వారా రాష్ట్ర స్థాయి అసోసియేషన్ ఏర్పాటు కోసం ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.మాజీ సైనికుల ఎన్నికలలో స్టేట్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా నాతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆంధ్రప్రదేశ్ నావల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ సూరెడ్డి శివ కుమార్లు పోటీ చేస్తూ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారిగా నియమింపబడిన కే.గోవిందరావుకు అందజేశారు.రాష్ట్రంలో తొలిసారి జరుగుతున్న మాజీ సైనికుల ఎన్నికలను విజయవాడలోనీ ఫ్రీడం ఫైటర్స్ బిల్డింగ్లో ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ప్రజలను జాగృతం చేసిన రాయప్రోలు

**బాపట్ల - నవభూమి** : తన అద్భుతమైన దేశభక్తి కవిత్వంతో ప్రజలను జాగ్రతం చేసిన మహాకవి రాయప్రోలు సుబ్బారావు అని పోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అన్నారు.రాయప్రోలు సుబ్బారావు 133 వ జయంతి సందర్భంగా గురువారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో పురపాలక ఉన్నత పాఠశాలలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏ దేశమేగినా,ఎందు కాలిడినా,పొగడరా నీ తల్లి భూమి భారతిని అంటూ నినదించారన్నారు.తెలుగు జాతి అన్నా,తెలుగు భాష,తెలుగు సంస్కృతి అన్నా ఆయనకు వల్ల మాలిన అభిమానం.తెలుగు తల్లి అనే భావనకు ఆయనే ప్రాణం పోశారన్నారు.ఆ విధంగా బాపట్లను తెలుగు తల్లి పుట్టినిల్లుగా తీర్చిదిద్దారన్నారు.తన ప్రబోధ కవిత్వంతో రాయప్రోలు ఆంధ్రులలో ఐక్యత తెచ్చారన్నారు.ఆంధ్ర కవిత్వంపై అధునాతన ముద్ర వేసిన వారిలో రాయప్రోలు అగ్రగణ్యులు అన్నారు.అమలిన శృంగార భావనకు ఆయన శ్రీకారం చుట్టారన్నారు.నవ్వి కవిత్వ ప్రవక్తగా,అభినవ నన్నయగా ఖ్యాతి గడిరచారన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజశ్రీ,ఉపాధ్యాయులు బుజ్జి,శ్రీదేవి,పూర్ణశంకర రావు,శ్రీనివాస్, సత్యనారాయణ,సుబ్బారావు, విద్యార్థినులు పాల్గొన్నారు.



# హోలీ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలి

◆ రణగొణ ధ్వనులను సృష్టిస్తూ ద్విచక్ర వాహనాలను నడిపితే ఉపేక్షించం ◆ అవాంఛనీయ ఘటనలను ప్రేరేపిస్తే కఠిన చర్యలు

◆ బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి



**బాపట్ల-నవభూమి** : ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి జిల్లా ప్రజలకు సూచించారు.శుక్రవారం జరగబోయే హెూలీ పండుగను పురస్కరించుకొని గురువారం జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ తెలిపారు.హెూలీ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఎక్కడ ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నామన్నారు.ప్రధాన కూడళ్ళు,ముఖ్యమైన ప్రదేశాలలో,దేవాలయాల వద్ద మసీదుల వద్ద పోలీస్ పికెట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.రణగొణ ధ్వనులు సృష్టిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించే వాహన చోదకులను ఉపేక్షించబోమని హెచ్చరించారు.అవాంఛనీయ ఘటనలను ప్రేరేపించే విధంగా వ్యవహరించిన,ఇతరులను రెచ్చగొట్టే విధంగా,మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యాఖ్యలు చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియాపై నిఘా ఉంచామని తెలిపారు.అసంబద్ధ వదంతులను వ్యాపింప చేస్తే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. హెూలీ సందర్భంగా రంగులను చల్లుకునే సమయంలో ఇతరులకు బాట సారులకు,వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా వారిపై రంగులు పడకుండా వ్యవహరించాలన్నారు.ప్రతి ఒక్కరూ మత సామరస్యాన్ని పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగ జరుపుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ సూచించారు.ఏదైనా అవాంఛనీయ ఘటన చోటు చేసుకున్న,అత్యవసరంగా పోలీస్ సహాయం కావలసి ఉన్న వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు డయల్ 100/112లకు (లేదా) స్థానిక పోలీసులకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు.

# గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం లక్ష్యాలను చేరుకోవాలి

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి





**బాపట్ల - నవభూమి** : పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం లక్ష్యాలను చేరుకోడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.గృహ నిర్మాణాలపై సంబంధిత శాఖ అధికారులతో గురువారం ఆయన స్థానిక కలెక్టరేట్లో సమీక్ష నిర్వహించారు.పక్కా గృహాల నిర్మాణ లక్ష్యాలలో పెండిరగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు.2019 నుండి 2024 మధ్యకాలంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ వర్గాలకు గృహాలు మంజూరై వివిధ దశలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నటువంటి వారికి ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందజేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. గృహాల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న 1.80 లక్షలు సరిపోక,వారి వద్ద వెసులుబాటు లేక ఆగిపోయిన గృహాలు జిల్లాలో సుమారు 16 వేల 85 ఉన్నాయని ఆయన తెలిపారు.ప్రభుత్వం మంచి ఉద్దేశంతో బీసీ,ఎస్సీ వర్గాలకు 50 వేలు చొప్పున,ఎస్టి వర్గాలకు 75 వేలు చొప్పున అదనపు ఆర్థిక సహాయం అందజేస్తుందని ఆయన తెలిపారు.ఎస్సీ,బీసీ వర్గాలకు మొత్తంగా 2.30 లక్షలు,ఎస్టి వర్గాలకు 2.55 లక్షలు మంజూరు చేయబడుతుందని ఆయన తెలిపారు.ఎవరికైతే ఇళ్ళు మంజూరు చేయబడ్డాయో ప్రతి మహిళకు సెర్ప్ నుండి లక్ష రూపాయలు రుణం ఇవ్వబడుతుందన్నారు.మొత్తంగా ఎస్సీ, బీసీ వర్గాలకు 3.30 లక్షలు, ఎస్టి వర్గాలకు 3.55 లక్షలు మంజూరు చేయబడుతుందన్నారు.ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా మీడియా ద్వారా తెలియజేయడమైనదన్నారు.ప్రజా ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని వారి సహాయంతో వారి వద్దకు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించే అవకాశం ఉంటుందన్నారు .ఎంఎస్ఓలు,సిఎస్ఓలు,ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లు సచివాలయ సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు.మండల స్థాయిలో రాజకీయ నాయకులను సంప్రదించి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.సచివాలయ సిబ్బంది జిఎస్డబ్ల్యూఎస్ వారీగా 16 వేల 85 మంది లబ్ధిదారుల గృహాలకు వెళ్లి వారితో సంప్రదించి వారి యొక్క గృహాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకోవాలన్నారు.ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయం గురించి వారికి తెలిపి వారిలో చైతన్యం తీసుకు వచ్చి, గృహాల నిర్మాణం పూర్తయ్యే విధంగా చూడాలన్నారు.పీఎం ఏవై 1.0 పథకం కింద గృహాల నిర్మాణానికి ఎంపికై అసంపూర్ణ నిర్మాణంలో ఉన్నటువంటి ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాల లబ్ధిదారుల వివరాలను జిఎస్డబ్ల్యూఎస్ వారి డేటా ఆధారంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల పోర్టల్లో పెట్టడం జరిగిందన్నారు .జిఎస్డబ్ల్యూఎస్ డేటాలో లేని కొన్ని పేర్లను ప్రత్యేకంగా లబ్ధిదారులను కలిసి వారి కుల ధ్రువీకరణ ఆధారంగా అప్లోడ్ చేయాలన్నారు.అప్లోడ్ చేసినట్లయితే జిఎస్డబ్ల్యూ డేటాలో వారి వివరాలను సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను ప్రభుత్వం ఒక యాప్ను ఏర్పాటు చేయడమైనదన్నారు.ప్రతి సచివాలయ సిబ్బంది ఆయా లబ్ధిదారుని ఇంటి వద్దకు వెళ్లి వారిని ఫోటో తీయాలన్నారు.ఆ లబ్ధిదారులతో రెండు ప్రశ్నలకు సమాధానాలు అడగాలన్నారు.ప్రభుత్వం అందించే అదనపు ఆర్థిక సహాయంతో గృహాలు కట్టుకుంటారా లేదా అని అడగాలన్నారు.అందుకు లబ్ధిదారులు అవును అంటే వారికి అదనపు నిధులు మంజూరు అవుతాయన్నారు.లేదు అంటే వారికి అదరపు నిధులు మంజూరు కాబడవని తెలిపారు.ఇందులో సవరణ ఎంపిక కూడా ఉందని తెలిపారు.ఈ సర్వే ఈనెల 15వ తేదీ నుండి చేపట్టడం జరుగుతుందన్నారు.ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ గాని సచివాలయ సిబ్బంది గాని యాప్ ద్వారా ఫోటోలు తీయాలన్నారు.గృహాల నిర్మాణంలో పునాది,లెంటల్,రూప్,స్లాబ్ లెవెల్,ప్రతి లెవెల్లో ఒక్కొక్క అధికారికి బాధ్యతలు అప్పగించబడ్డాయన్నారు.మొత్తంగా,పిడి హౌసింగ్ ను పర్యవేక్షణ అధికారిగా నియమించారన్నారు.లబ్ధిదారులు అదనపు నిధుల మంజూరులో ఎంపిక అయినట్లయితే ఆ లబ్ధిదారుని ఇంటి పురోగతి ఆయా అధికారులపై ఉంటుందన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ఆ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.10 డిసెంబర్ 24న పూర్తయిన గృహాలకు నగదు చెల్లింపు చేయడమైనదన్నారు.పూర్తయిన గృహాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు.ఆ గృహాలకు లోపల బయట ప్లాస్టింగ్, ఫ్లోరింగ్,కిటికీలు,తలుపులు ఉన్నట్లయితే వారిని కూడా ఫోటోలు తీసి యాప్లో అప్లోడ్ చేయాలన్నారు.వారికి కూడా ప్రభుత్వ అదనపు ఆర్థిక సహాయం మంజూరు చేయబడుతుందన్నారు.ప్రభుత్వం మే 2025 నాటికి 8 వేల 299 ఇళ్ళను పూర్తి చేయుటకు జిల్లాకు లక్ష్యంగా ఇచ్చారని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ లక్ష్యాలను గడువు నాటికి పూర్తి చేయుటకు ఎంఎస్ఓలు,ఎంపీడీవోలు,ఏఈలు,డిఇలు,ప్రత్యక్షత శ్రద్ధ వహించి కెపిఐలో వృద్ధి సాధించాలన్నారు.పీఎం ఏవై 2.0 కింద బాపట్ల జిల్లా యుడిఎలో ఉన్నందున కొత్తగా నిర్మించుకునే ఇండ్లకు 2.50 లక్షలు మంజూరు చేయబడుతుందని ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలకు టామ్ టామ్ ల ద్వారా, సమావేశాల ద్వారా ప్రచారం చేసి వారు ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకునే విధంగా కృషి చేయాలని ఎంపీడీవోలకు ఆయన సూచించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గృహ నిర్మాణాలలో పని దినాలు కల్పించాలన్నారు. నిర్దేశించిన మాదిరిగా 90 పని దినాలు చూపి లబ్ధిదారులకు కూలి సొమ్ము చెల్లించాలన్నారు.గృహ నిర్మాణాల పర్యవేక్షణపై నోడల్ అధికారిగా జిల్లా సంయుక్త కలెక్టర్ను నియమించడమైనదని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఎమ్ .ఎస్ఓలు, ఎంపీడీవోలు,పిడి హౌసింగ్ అందరూ క్షేత్రస్థాయిలో వెళ్లి పర్యవేక్షించాలన్నారు.వారంలో ఒకరోజు సంయుక్త కలెక్టర్ సమీక్ష నిర్వహిస్తారన్నారు.సంయుక్త కలెక్టర్ పర్యవేక్షణలో ఎవరైనా లక్ష్యాలను పూర్తి చేయుటలో అలసత్వం వహించిన ఎడల వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని అధికారులను ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర్లు,ఈఇలు,డిఈలు,ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరకొండ తిరునాళ్ళకు పటిష్ట భద్రత

◆ రెండు డ్రోన్లతో నిఘా..ఆలయ పరిసర ప్రాంతాలను సీసీ కెమెరాలతో పర్యవేక్షణ ◆ 650 మంది పోలీసులతో బందోబస్తు



**బాపట్ల - నవభమి** : అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తుషార్ దూడి తెలిపారు.గురువారం తిరునాళ్ల బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు.ఎటువంటి ఆవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తీసుకోవలసిన చర్యల గురించి పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.వాహనాలను దారి మళ్లించే ప్రదేశాలను,పార్కింగ్ ప్రదేశాలను,భక్తులు దర్శనానికి వెళ్లడానికి ప్రవేశ ద్వారం నుండి ఏర్పాటు చేసిన క్యూలైన్లను,పోలీస్ కంట్రోల్ రూమ్ ను, పోలీస్ అవుట్ పోస్ట్ ను పరిశీలించారు. ట్రాఫిక్ విధుల్లో వున్న సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఏమాత్రం ఆ జాగ్రత్తగా ఉన్న ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.దేవాలయ ప్రవేశ ద్వారాల వద్ద క్యూలైన్లలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది తోపులాటలు జరగకుండా చూసుకోవాలన్నారు.విద్యుత్ ప్రభల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళకు సుమారు 2.5 లక్షల నుండి 3 లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు.దానికి అనుగుణంగా మొత్తం సుమారు 650 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.వీరిలో 4 గురు డిఎస్పీలు 13 మంది సీఐలు 46 మంది ఎస్ఐలు ఉన్నారన్నారు. దొంగతనాలు ఇతర అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా దేవాలయం దాని పరిసర ప్రాంతాలలో మొత్తం 70 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. వాటిని పోలీస్ కంట్రోల్ రూమ్కు అనుసంధానం చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు.బహిరంగ ప్రదేశాలలో, పార్కింగ్ ప్రదేశాలలో నిఘా కోసం 2 డ్రోన్లను వినియోగించనున్నామన్నారు.భక్తులు రద్దీ ఎక్కువగా వుండే ప్రదేశాలలో దొంగతనాలకు పాల్పడే వారిని గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు సాధారణ దుస్తులలో పోలీసులను నియమించడం జరుగుతుందన్నారు.ప్రజలకు పార్కింగ్,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా తగిన ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ప్రజలకు సహాయం అందించేందుకు దేవాలయ ప్రాంగణంలో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## పన్నుల వసూళ్లపై సమీక్ష సమావేశం



**బాపట్ల-నవభూమి** : బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో పుర పరిపాలన శాఖ ప్రాంతీయ సంచాలకులు గుంటూరు రీజియన్ యస్.హరికృష్ణ,మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డితో కలిసి కమిషనర్ ఛాంబర్లో ఆస్థి పన్నులు,ఖాళీ స్థలం పన్నులు,నీటి కుళాయి చార్జీల వసూళ్లపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పురపాలక సంఘ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఆర్డి మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున పన్నుల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.ఇప్పటివరకు వసూళ్లు చేసిన పురోగతిపై సమీక్ష నిర్వహించారు. వసూళ్లు కావలసిన బకాయిలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి,ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించాలాన్నారు.పన్నుల వసూళ్ళలో అలసత్వం వహించిన సిబ్బందిపై చర్యలకు వెనుకాడేది లేదన్నారు.ఆర్థిక సంవత్సరం మార్చి ముగిసేలోపు 100శాతం పన్నులు వసూలు చేయాలన్నారు.రెవెన్యూ అధికారి,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,పన్నుల వసూళ్ల సిబ్బందితో సమన్వయం చేసుకొని రోజువారి సమీక్ష నిర్వహించి బకాయిదారులు నుండి పన్నులను చెల్లించే విధంగా కృషి చేయాలన్నారు.బాపట్ల పట్టణ ప్రజలు పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు డి.శివరామకృష్ణ,షేక్ ఇమామ్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేను విజయవంతం చేయండి

### అదనపు కమిషనర్ వై.ఓ నందన్





**నెల్లూరు,మార్చి 13,(నవభూమి)**: :ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే ను నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో విజయ వంతం చేయాలని అదనపు కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు.కార్పొరేషన్ కార్యా లయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో పారిశుద్ధ్య విభాగం అధికారులు సిబ్బందితో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వినూత్నమైన ఆలోచనలతో ఫ్లోర్ పాయింట్ల వద్ద చెత్త వేయడాన్ని విజయవంతంగా అరికట్టిన పారిశుధ్య మేస్త్రీలను అభినందించారు.నగరవ్యాప్తంగా బ్లాక్ స్పాట్లను గుర్తించి ఆయా ప్రాంతాలలో శుభ్రం చేసి రంగవల్లులు పూల కుండీలు ఉంచి తిరిగి అక్కడ చెత్త వేయకుండా పర్యవేక్షించాలని అదనపు కమిషనర్ ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో పొందుపరిచిన 10 ప్రశ్నలను ప్రజలకు వివరించి నగరంలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ గురించి వారి అభిప్రాయాలను సేకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు,వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.


## పని ఒత్తిడి గురించి తహసీల్దార్ వినతి పత్రం

### గుడివాడ రూరల్ మండలం వీఆర్వోలు పడుతున్న పని ఒత్తిడి గురించి తహశీల్దార్కి వినతి పత్రం



**గుడివాడ రూరల్ 13**:-గుడివాడ మండల రూరల్లో జరుతునున్న పెన్షన్ పంపిణీ,పి4, సర్వే, వర్క్ ఫ్రొం హెూమ్ ,మరియు ఎంఎస్ఎంఈ,లి ఇతర సర్వే లలో గ్రేడ్. పంచాయతీ సెక్రటరీ వారలు ఎటువంటి భాగస్వామ్యం లేకుండా గ్రేడ్. వీఆర్వో లకు మాత్రం ఎక్కువ క్లస్టర్ లు వేస్తూ మరియు టార్గెట్ లు ఇస్తూ మెమో లు ఇస్తూ పంచాయతీ సెక్రటరీ లు గ్రేడ్. వీఆర్వో లపై పని ఒత్తిడి చేస్తున్నారు...కానీ పంచాయతీ సెక్రటరీ లు మాత్రం ఎటువంటి డ్యూటీలు వేసుకోకుండా కేవలం పెత్తనం చేస్తూ పర్యవేక్షణ చేస్తున్నారు అని సదరు విషయమై వీఆర్వో లు పడుచున్న సమస్యలను శ్రీయుత కలెక్టర్ గారి దృష్టికి తీసుకుని వెళ్లవలసినది గా గుడివాడ తహసీల్దార్ గారికి గుడివాడ మండల గ్రేడ్. వీఆర్వో అసోసియేషన్ తరుపున వినతిపత్రం ఇవ్వడం జరిగినది.

## నూతన కార్యవర్గ సభ్యులను అభినందించిన డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య



**అనంతపురం మార్చి 13 నవభూమి** :డాగూరే ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగాఎన్నికైన కార్యవర్గ సభ్యులని డిప్యూటీ మేయర్ దాసరి వాసంతి సాహిత్య అభినందించారు.అందరి జీవితాల్లో అన్ని గురుతులను తరాలకు జ్ఞాపకాలుగా ఉండేపోయేలా చేసేది ఫోటోగ్రఫీ అని , అంచలంచలుగా ఎదుగుతున్న ఈ రంగంలో అనంతపురం వారు ముందంజగా ఉండాలని ఆకాంక్షించారు.